సత్యమేవ జయతే

సాక్షి


WWW.SAKSHI.COM

పేజీలు: 10+8 వెల: ₹ 5.50

సంపుటి: 16 సంచిక: 194

బుధవారం 4-10-2023

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



'పారదర్శకతతో పథకాలు అమలు చేస్తే చిట్టచివరి వ్యక్తికి కూడా సంక్షేమం అందుతుంది'


లక్షల్లో డిజైన్లు.. వేలల్లో వెరైటీలు..
అద్భుతమైన ప్రారంభోత్సవ ఆఫర్లు
THE ONE STOP SHOP
1+1 OFFERS
COMBO OFFERS
CMR SHOPPING MALL
The joy of life
బస్ స్టేషన్ ఎదురుగా, ఉప్పల్
1 బండారులంక శారీస్ ₹69
1 సూరత్ శారీస్ ₹99 ONLY
2 సూరత్ ప్రింట్ శారీస్ ₹350
2 ఫ్యాన్సీ శారీస్ ₹389
2 ఆరెంజ్ షిఫాన్ శారీస్ ₹400
2 సూరత్ ప్రింట్ శారీస్ ₹444
2 కేరళ కాటన్ శారీస్ ₹499
2 సూరత్ ఫ్యాన్సీ శారీస్ ₹500
3 మార్బుల్ ప్రింట్ శారీస్ ₹555
2 రెయిన్‌బో శారీస్ ₹600
2 హ్యాండ్లూమ్ కాటన్ శారీస్ ₹666
3 సూరత్ కాంబో శారీస్ ₹749
2 కాటన్ శారీస్ ₹777
2 ఫ్యాన్సీ బూటా శారీస్ ₹799
2 బనారస్ బాతిక్ ₹800
2 మల్ మల్ కాటన్ ప్రింట్ శారీస్ ₹888
2 సాఫ్ట్ సిల్క్ శారీస్ ₹888
2 కుంభకోణం శారీస్ ₹999
2 కుప్పడం శారీస్ ₹1199
2 పాటూర్ శారీస్ ₹1299
2 ఉప్పాడ శారీస్ ₹2999
2 మాంగళ్య పట్టు శారీస్ ₹2999
2 చంద్రిక పట్టు శారీస్ ₹4000
2 మహాదేవ పట్టు శారీస్ ₹5000
కిడ్స్‌వేర్
2 హొసరీ కాప్రిస్ ₹199
2 కాటన్ ఫ్రాక్స్ ₹399
2 బాయ్స్ లోయర్స్ ₹399
2 బాయ్స్ కాటన్ ప్యాంట్స్ ₹399
2 బాయ్స్ టీ-షర్ట్స్ ₹449
2 బాయ్స్ షర్ట్స్ ₹449
2 బాబా సూట్స్ ₹499
2 హొసరీ ఫ్రాక్స్ ₹499
2 గర్ల్స్ స్కర్ట్స్ ₹599
మెన్స్‌వేర్
మెన్స్ టీ-షర్ట్స్ ONLY ₹99
2 ఫార్మల్ షర్ట్స్ ₹499
2 ఫార్మల్ ట్రౌసర్స్ ₹499
3 మెన్స్ టీ-షర్ట్స్ ₹499
2 క్యాజువల్ షర్ట్స్ ₹899
3 ఫార్మల్ షర్ట్స్ ₹899
3 ₹949
2 క్యాజువల్ డెనిమ్స్ ₹999
5 క్యాజువల్ షర్ట్స్ ₹999
3 కాటన్ ట్రౌజర్స్ ₹1199
మెన్స్ డ్రెస్ మెటీరియల్
1+1 ₹499
1+1 ₹999
ఉమెన్స్‌వేర్
4 దుప్పట్స్ ₹99
2 లేడీస్ కుర్తాస్ ₹199
2 లేడీస్ లెగ్గింగ్స్ ₹199
2 లేడీస్ నైటీస్ ₹199
2 లేడీస్ నైటీస్ ₹333
1 కాటన్ డ్రెస్ మెటీరియల్ ₹333
2 లేడీస్ కుర్తాస్ ₹349
2 లేడీస్ షార్ట్స్ ₹349
3 లేడీస్ ప్లాజో ₹399
2 లేడీస్ కుల్లొట్స్ ₹399
1 చుడీదార్ రెడీమేడ్ ₹444
2 లేడీస్ టీ-షర్ట్స్ ₹499
2 లేడీస్ కుర్తాస్ ₹555
2 కాటన్ పర్స్ డ్రెస్‌మెటీరియల్స్ ₹555
2 పలాజో సెట్ ₹649
2 స్ట్రెయిట్ కట్ చుడీదార్స్ ₹666
2 కాటన్ ప్రింట్ పర్స్ డ్రెస్‌మెటీరియల్స్ ₹799
2 సింథటిక్ డ్రెస్ మెటీరియల్ ₹859
2 పటియాల చుడీదార్స్ ₹888
3 డ్రెస్‌మెటీరియల్స్ కాంబో ప్యాక్ ₹999
2 నెట్ గాగ్రా ₹1399
2 ప్రింట్ గాగ్రా ₹1599
1+1 ₹299
(6x6) 1+1 ₹666
జైపూర్ బెడ్‌షీట్స్
1+1 ₹549
పిల్లోస్ 1+1 ₹199
• చీరలు • చుడీదార్స్ • గాగ్రాస్ • ఉమెన్స్ వేర్ • మెన్స్‌వేర్ • కిడ్స్ రెడీమేడ్స్ • కాస్మెటిక్స్
FOLLOW US ON
/cmrshoppingmallindia /cmrshoppingmall
• విశాఖపట్నం • గాజువాక • గోపాలపట్నం • గుంటూరు • రాజమహేంద్రవరం • విజయనగరం • శ్రీకాకుళం • తిరుపతి • కాకినాడ • ఏలూరు • అనకాపల్లి • భీమవరం • అమలాపురం • నరసన్నపేట • నర్సీపట్నం • ఒంగోలు • విజయవాడ • కొత్తగూడెం • ఖమ్మం • సూర్యాపేట • మిర్యాలగూడ

క్లుప్తంగా

15 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు


వనస్థలిపురం: ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలని, భక్తిభావం ఉన్న చోట నేరాలు తగ్గుతాయని వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ జలంధర్ రెడ్డి అన్నారు. మంగళవారం వనస్థలిపురం సచివాలయనగర్‌లోని శ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన కార్యక్రమంలో శ్రీవారి బ్రహ్మోత్సవాల బ్రోచర్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆలయ చైర్మన్ లక్ష్మయ్య, పాలకవర్గ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఆలయ చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య మాట్లాడుతూ, ఈ నెల 15 నుంచి 24 వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆలయ ప్రధాన కార్యదర్శి పి.సత్యనారాయణ, వైస్ చైర్మన్ ఆర్.జగదీశ్‌కుమార్, కోశాధికారి కె.శ్రీధర్, సంయుక్త కార్యదర్శి పి.శ్యామల, సహాయ కోశాధికారి జె.రామలక్ష్మి, సభ్యులు వెంకటేశ్వర్‌రావు, రమేష్‌బాబు, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి: సీఐటీయూ


ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న వీరయ్య, ఆశావర్కర్లు

ఎల్‌బీనగర్: అరకొర వేతనాలతో అర్ధాకలితో అలమటిస్తున్న ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షుడు ఎం.వీరయ్య ఆధ్వర్యంలో ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వీరయ్య మాట్లాడుతూ...ఆశావర్కర్లకు ప్రభుత్వం కేవలం రూ. 9700 లు వేతనం చెల్లిస్తూ వారిచే వెట్టి చాకిరి చేయించుకుంటోందని ఆరోపించారు. పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా ఆశా వర్కర్లకు నెలకు రూ .18 వేల వేతనం చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కీసర నర్సిరెడ్డి, ఎల్లయ్య, ఆశావర్కర్ల యూనియన్ సభ్యులు రమ్య, హేమలత, కృష్ణవేణి, క్రాంతి భార్గవి, అరుణ, వెంకటమ్మ పాల్గొన్నారు.

రేస్ క్లబ్ స్టీవార్డ్‌కు సన్మానం


భరత్‌భూషణ్‌ను సన్మానిస్తున్న రాజశేఖర్‌రెడ్డి

చాదర్‌ఘాట్: మలక్‌పేటలోని హైదరాబాద్ రేస్ క్లబ్‌కు గవర్నమెంట్ నామినీ స్టీవార్డ్‌గా మలక్‌పేటకు చెందిన భరత్ భూషణ్ నియమితులయ్యారు. బుధవారం మలక్‌పేట పీస్ కమిటీ సభ్యుడు కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి ఆయనను కలిసి శాలువాతో సన్మానించారు. మలక్‌పేట మునిసిపల్ కాలనీకి చెందిన భరత్ భూషణ్ మరిన్ని పదవులు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో చీపురు రాజారావు గౌడ్, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

నెహ్రూ హాకీ టోర్నమెంట్ సొసైటీ అధ్యక్షుడిగా భర్వాని



నాగోలు: జవహర్‌లాల్ నెహ్రూ హాకీ టోర్నమెంట్ సొసైటీ అధ్యక్షుడిగా నాగోలుకు చెందిన యష్ భర్వాని నియమితులయ్యారు. ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ నియామకాన్ని ప్రకటించారు. యష్ భర్వాని నగరంలో ఉన్న గూంచా గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. రెండేళ్ల పాటు సొసైటీకి అధ్యక్షుడిగా కొనసాగనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జవహర్ లాల్ నెహ్రూ హాకీ టోర్నమెంట్ సొసైటీని భారత మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జ్ఞాపకార్థం హాకీ జాతీయ గ్రేమ్‌ను ప్రోత్సహించడానికి ఏర్పాటు చేశారన్నారు. అప్పటి నుంచి హాకీ టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నట్టు యష్ భర్వాని తెలిపారు.

వృద్ధురాలి అదృశ్యం


బుచ్చమ్మ

చంచల్‌గూడ: ఇంటి నుంచి బయటకు వెళ్లి వృద్ధురాలు అదృశ్యమైన ఘటన మంగళవారం మాదన్నపేట పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, ఫిర్యాదీ రాజమణి కథనం ప్రకారం..కుర్మగూడ డివిజన్ వినాయక్‌నగర్‌లో నివాసముండే ఈ.బుచ్చమ్మ (78) మోయిన్‌పేటలో ఉండే తన సోదరి ఇంటికి వెళ్తానని సోమవారం మధ్యాహ్నం ఎంజీబీఎస్‌కు బయలు దేరింది. సాయంత్రం గడిచినా కుమార్తె ఇంటికి వెళ్లలేదు. దీంతో బుచ్చమ్మ కోసం పలు ప్రాంతాల్లో గాలించడంతో పాటు బంధువులను వాకబు చేసినా ఆచూకీ తెలియ రాలేదు. దీంతో ఆమె కుమార్తె రాజమణి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బస్తీల్లో గంజాయి గుప్పు..గుప్పు!

- ఎల్బీనగర్ పరిధిలో పేట్రేగుతున్న గంజాయి ముఠాలు
- మత్తులో యువకుల గ్యాంగ్ వార్
- రోడ్లపై వెళ్లే వారిపైనా దాడులు
- పాన్‌షాపుల్లో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి విక్రయాలు


కామినేని చౌరస్తాలో గొడవ పడుతున్న యువకులకు కౌన్సెలింగ్ ఇస్తున్న పోలీసులు (ఫైల్)


ఎన్టీఆర్‌నగర్ కూరగాయల మార్కెట్‌లో కత్తితో దాడి చేస్తున్న యువకుడు (ఫైల్)


కామినేని చౌరస్తా వద్ద గంజాయి మత్తులో వ్యక్తిపై దాడికి పాల్పడిన దృశ్యం (ఫైల్)

నాగోలు: నేరాల నియంత్రణకు, గంజాయి వంటి మత్తు పదార్థాల విక్రయాలకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు నిఘా, తనిఖీలతో జల్లెడ పడుతున్నప్పటికీ ఎల్‌బీనగర్ జోన్ పరిధిలో గంజాయి ముఠాల ఆగడాలకు మాత్రం అడ్డుకట్ట పడటం లేదు. గంజాయి మత్తులో యువకులు దారుణాలకు ఒడిగతున్నారు. ఓ వైపు కళాశాలల్లో చదువుకుంటూనే.. మరో వైపు మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారు.

- బస్తీల్లోని యువత మత్తు పదార్థాలకు బానిసై గుంపులు గుంపులుగా తిరుగుతూ గ్యాంగ్ వార్‌లకు దిగుతూ ఫ్యాక్షన్ తరహా ఉదంతాలకు కారణమవుతున్నారు.
- రోడ్లపైన, బస్తీల్లోని ఖాళీ స్థలాల్లోను తిష్టవేసి రోడ్లపై వెళ్లేవారిని ఇబ్బందులకు గురి చేయడంతో పాటు దాడులు చేస్తున్నారు.
- అర్ధరాత్రి వేళ బస్తీ రోడ్లపై గానా భజానాతో పుట్టిన రోజు వేడుకలు నిర్వహిస్తున్నారు. ఎవరైనా అడ్డుచెప్తే వారిపై దాడులకు దిగుతున్నారు.
- ఎల్‌బీనగర్ ప్రాంతంలోని ఎన్టీఆర్‌నగర్ బస్తీ, భరత్‌నగర్, రాజీవ్‌గాంధీనగర్, నాగోలు జైపురికాలనీ, సర్వే నం.58లో, మల్లికార్జున్‌నగర్, కొత్తపేట ప్రాంతంలోని నువ్వులబండ, మాన్సురాబాద్ వీకర్ సెక్షన్ కాలనీ, గుంటి జంగయ్య కాలనీ, సరూర్‌నగర్, అంబేడ్కర్ నగర్, సీసాల బస్తీ, వనస్థలిపురం, హయత్‌నగర్ విడిజన్ల పరిధిలోని పలు బస్తీల్లో గంజాయి ముఠాల వల్ల నిత్యం గొడవలు జరుగుతున్నాయి.
- మీర్‌పేట పరిధిలోని నందనవనం, వాంబే కాలనీలో నిత్యం గంజాయి కొందరు యువకులు గంజాయి తాగుతూ స్థానికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.
- బస్తీలో అర్ధరాత్రి వరకు బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా బార్లు తెరిచి ఉంటున్నాయి. అక్కడ పీకలదాకా మద్యం తాగిన యువకులు ఆ మత్తులో రోడ్డుపైకి వచ్చి వీరంగం సృష్టిస్తున్నారు.
- ఇక గంజాయి మత్తులో ఉన్న యువకులైతే హత్యలు, అత్యాచారాలకు కూడా పాల్పడుతున్నారు.

గంజాయి కేంద్రాలుగా పాన్‌షాపులు:
ఎల్‌బీనగర్ పరిధిలోని పలు చౌరస్తాలో ఉన్న పాన్ షాప్‌ల్లో గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లలో నింపి విక్రయిస్తున్నారు. నగరంలోని ధూల్‌పేట నుంచి గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఇక్కడ విక్రయిస్తున్నారు. గంజాయి మత్తులో యువత అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. మీర్‌పేట పరిధిలో మైనర్ బాలికపై గంజాయి గ్యాంగ్ అత్యాచారానికి పాల్పడిన ఘటనే ఇందుకు నిదర్శనం.

- పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టిపెట్టి గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయాలకు అడ్డుకట్ట వేయాలని, మద్యం బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు

ఎల్‌బీనగర్ ప్రాంతంలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో నేరాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నాం. రాత్రి సమయంలో బస్తీల్లో విస్తృత తనిఖీలు నిర్వహించి అనుమానితులపై కేసులు నమోదు చేస్తున్నాం. బస్తీల్లో గంజాయి, గుట్కా విక్రయాలు అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నాం. మద్యం బెల్ట్ షాపులు మూసివేయిస్తున్నాం. వాటి నిర్వాహకులపై కేసులు నమోదు చేయించడం, తరచూ వాహన తనిఖీలు చేపట్టడంతో పాటు రోడ్లపై తిష్టవేసి ఇతరులకు ఇబ్బందులకు గురిచేసే యువకులపై పీటీ కేసులు నమోదు చేస్తున్నాం.
– సాయిశ్రీ, ఎల్‌బీనగర్ డీసీపీ

నాలుగేళ్లలో రూ.3,700 కోట్ల అభివృద్ధి


విశ్వేశ్వరయ్య ఇంజనీర్స్ కాలనీలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

హస్తినాపురం: ఎల్‌బీనగర్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తున్నానని, గడిచిన నాలుగేళ్లలో రూ. 3 వేల 700 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం హస్తినాపురం డివిజన్‌లోని వివిధ కాలనీలలో రూ. 5.45 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చానని చెప్పారు. డివిజన్‌లోని వివిధ కాలనీల్లో వాటర్ వర్క్స్ యూజీడీ డ్రైనేజీ, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో 120 కోట్ల రూపాయల టెండర్లకు ఆమోదం లభించిందని, అతిత్వరలోనే ఆ పనులను ప్రారంభిస్తామన్నారు. హస్తినాపురం డివిజన్ పరిధిలోని జయకృష్ణ ఎన్‌క్లేవ్ కాలనీలో నిర్మించిన స్విమ్మింగ్‌పూల్‌ను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. బైరామల్‌గూడలో ఫ్లైఓవర్ 40 రోజుల్లో అందుబాటులోకి వస్తుందని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వెల్లడించారు. 2025 సంవత్సరంలో సాగర్‌రింగ్ రోడ్డు నుంచి బీఎస్‌రెడ్డినగర్ వరకు ఫ్లైఓవర్ నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో ద్వారకానగర్ కాలనీ అధ్యక్షుడు ఆర్.బాల్‌రెడ్డి, కొల్లు నర్సింహారెడ్డి, బోయపల్లి మోహన్‌రెడ్డి, విశ్వేశ్వరయ్య కాలనీ అధ్యక్షుడు మంకాల శేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్. ఐలేష్‌గౌడ్, కోశాధికారి చిన్నపురెడ్డి, సాంస్కృతిక కార్యదర్శి అమర్‌నాథ్ యాదవ్, డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆందోజు సత్యంచారి, ప్రధాన కార్యదర్శి నల్ల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి దసరా మేళా బ్రోచర్ ఆవిష్కరణ


బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ ఎల్. రమణ, పద్మశాలి సంఘం నాయకులు

నాగోలు: పద్మశాలి సంఘం ఎల్‌బీనగర్ సర్కిల్ ఆధ్వర్యంలో ఆటోనగర్ హరిణ వనస్థలి ఆవరణలో నవంబర్ 5న జరిగే 21 వ పద్మశాలి దసరా మేళాకు సంబంధించిన బ్రోచర్‌ను మంగళవారం కొత్తపేటలోని పద్మశాలి సంఘం కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎల్.రమణ ఆవిష్కరించారు. పద్మశాలి సమాజ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రెండు దశాబ్దాలుగా ప్రతి సంవత్సరం దసరా మేళా నిర్వహిస్తున్నందుకు నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు పున్న గణేష్, మేళా నూతన చైర్మన్ కొకుంట్ల రవితేజ మాట్లాడుతూ, ఈసారి మేళా లో పద్మశాలీయుల రాజకీయ ఎదుగుదలపై చర్చించడంతో పాటు సన్మానాలు, ఉచిత వైద్య శిబిరాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో పద్మశాలీయులు హాజరుకావాలని వారు కోరారు. కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు బొమ్మ రఘురాం, గౌరవ అధ్యక్షుడు వేముల రాము నేత, కార్యదర్శి గడ్డం లక్ష్మీనారాయణ, గౌరవ సలహాదారులు బూరుగు తులసీ దాస్, పున్న రమేష్ నేత. గ్రేటర్ హైదరాబాద్ యువత కమిటీ అధ్యక్షుడు గుర్రం శ్రావణ్, సంఘం ఉపాధ్యక్షుడు తలాటి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి


ఎస్ఆర్ఎల్ కాలనీలో రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్

నాగోలు: కొత్తపేట డివిజన్ ఎస్ఆర్ఎల్ కాలనీలో చేపట్టే సీసీ రోడ్డు పనులను నాణ్యత పాటించి త్వరగా పూర్తి చేయాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ అధికారులకు సూచించారు. మంగళవారం కొత్తపేట డివిజన్ ఎస్ఆర్ఎస్ కాలనీలో కొత్తగా వేస్తున్న సీసీ రోడ్డు పనులను కాలనీవాసులతో కలిసి కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులు ఏఈ మాతృనాయక్, వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు అక్కడికి పిలిపించి రోడ్డు పనులపై సమీక్షించారు. పనులను త్వరగా పూర్తి చేయాలని కాలనీలో ప్రధాన రోడ్డు కావడం వల్ల ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరైన లెవెల్స్ చూసుకొని వేయాలని, రోడ్డు పనులలో నాణ్యత పాటించాలని అధికారులను కోరారు. కాలనీలో ఉన్న వివిధ సమస్యలపై కాలనీ వాసులతో చర్చించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సుధాకర్, శ్రీనివాస్‌రావు, అశోక్ చారి, యాదయ్య, రాజేశ్వర్ గౌడ్, నాయకులు మంచి రాజేష్, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం


సీవరేజీ పైప్‌లైన్ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ కొత్తకాపు అరుణరవీందర్‌రెడ్డి

సైదాబాద్: డివిజన్ పరిధిలోని కాలనీలు, బస్తీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణరవీందర్ రెడ్డి అన్నారు. మంగళవారం కార్పొరేటర్ వాటర్ వర్క్స్ అధికారులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి జీఏ–1 కాలనీలో నూతనంగా నిర్మించనున్న సీవరేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దశాబ్దాల కాలం క్రితం నిర్మించిన తాగునీటి, సీవరేజీ పైప్‌లైన్ల వలన డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. సైదాబాద్‌లోని అన్ని ప్రాంతాల్లో తాగునీటి, సీవరేజీ పైప్‌లైన్లను ప్రణాళికాబద్ధంగా ఆధునీకరిస్తామన్నారు. పైప్‌లైన్ పనులు పూర్తైన ప్రాంతాల్లో వెంటనే అక్కడి రహదారులను సైతం ఆధునీకరిస్తామని కార్పొరేటర్ తెలిపారు. కార్యక్రమంలో వాటర్‌వర్క్స్ డీజీఎం షీలారాణి, ఏఈ శ్రవణ్‌కుమార్, వర్కింగ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, కాలనీ సభ్యులు రామరాజు, నీరజ, సత్యనారాయణ పాల్గొన్నారు.

డీసిల్టింగ్ వాహనం ప్రారంభం

మలక్‌పేట: డివిజన్‌లో మురుగు సమస్య తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని మూసారం బాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్ రెడ్డి అన్నారు. దళితబంధు పథకంలో మంజూరైన సీవరేజీ డీసిల్టింగ్ వాహనాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మూసారంబాగ్‌కు కొత్త వాహనం కేటాయించడంతో మురుగు సమస్యకు చెక్ పడుతుందన్నారు. జెట్టింగ్ మిషన్ వాహనం, సిబ్బందిని పెంచే విధంగా చూడాలని కార్పొరేటర్ వాటర్ వర్క్స్ ఏరియా మేనేజర్ చంద్రునాయక్‌ను కార్పొరేటర్ కోరారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ షకీల్, బీజేపీ నాయకులు మధుసూదన్‌రెడ్డి, దినేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా జగదీష్

నాగోలు: ఎమ్మార్పీఎస్ టీఎస్ ఎల్‌బీనగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఎల్‌బీనగర్‌కు చెందిన కురుపతి జగదీష్ నియమితులయ్యారు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ.. జగదీష్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం పాపయ్యను జగదీష్ మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

విద్యుత్ ఉద్యోగిపై ఫిర్యాదు

చంచల్‌గూడ: విద్యుత్ బిల్లు వసూలు చేసేందుకు వచ్చి మహిళలతో అసభ్యకరంగా మాట్లాడుతున్నాడని మంగళవారం మాదన్నపేట బస్తీవాసులు ఏడీకి ఫిర్యాదు చేశారు. వివరాలు... విద్యుత్ శాఖ బిల్ కలెక్టర్ రజనీష్ కరెంట్ బిల్లు వసూళ్ల కోసం వచ్చి మహిళలతో అసభ్యకరంగా వ్యవహరిస్తున్నాడని మాదన్నపేట బస్తీవాసులు ఏడీ వినోద్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో స్థానిక నాయకులు తంగెళ్ల సుధీర్, ఉగాది మహేష్, శ్రీకాంత్, శివ తదితరులున్నారు. ఈ ఘటనపై పోలీసు స్టేషన్‌లో మాత్రం ఎలాంటి ఫిర్యాదు నమోదు కాలేదు.

విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని వినతి

చైతన్యపురి: డివిజన్‌లో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి మంగళవారం సరూర్‌నగర్ ఎలక్ట్రికల్ ఏడీఈ తిరుపతయ్యకు వినతి పత్రం సమర్పించారు. డివిజన్‌లో కొత్త కేబుల్ వైర్లు అవసరమని, పాత వైర్లు సాగిపోయి చెట్ల కొమ్మలకు తాకడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందన్నారు. అవసరమైన ప్రాంతాల్లో స్తంభాలు, నూతన కేబుల్ ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ కోరారు.

స్వర్ణకారుడి ప్రతిభ.. 'సూక్ష్మ వరల్డ్ కప్' తయారీ


సూక్ష్మ వరల్డ్ కప్-2023 నమూనా
(ఇన్‌సెట్‌లో స్వర్ణకారుడు రాచకొండ రాజు)

చైతన్యపురి: క్రికెట్ వరల్డ్ కప్–2023 సందర్భంగా కొద్దిపాటి బంగారంతో ఓ స్వర్ణకారుడు సూక్ష్మ నమూనా వరల్డ్ కప్‌ను రూపొందించాడు. నల్గొండ జిల్లాకు చెందిన రాచకొండ రాజు సూక్ష్మ కళాకారుడిగా ఇప్పటికే 10 వరల్డ్ రికార్డులు సొంతం చేసుకున్నాడు. వృత్తి రీత్యా దిల్‌సుఖ్‌నగర్‌లో ఉంటున్న ఇతను వరల్డ్ కప్‌ను దృష్టిలో పెట్టుకొని రోజుకు రెండు గంటల చొప్పున ఐదు రోజులు కష్టపడి.. కేవలం 200 మిల్లీ గ్రాముల బంగారం, ప్లాటినంతో సూక్ష్మ వరల్డ్ కప్‌ను తయారు చేశాడు. 6 మిల్లీ మీటర్ల ఎత్తు 3 మిల్లీ మీటర్ల వెడల్పుతో బాల్‌పాయింట్ పెన్ మొన సైజులో వరల్డ్ కప్ రూపొందించినట్లు రాజు తెలిపాడు. మంగళవారం చార్మినార్ వద్ద ఈ సూక్ష్మ వరల్డ్ కప్‌ను ప్రదర్శించినట్లు తెలిపాడు.

న్యాయవాదిని దూషించిన ముగ్గురిపై కేసు

చైతన్యపురి: న్యాయవాదిని కులం పేరుతో దూషించిన ముగ్గురిపై సరూర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ గణేష్ తెలిపిన వివరాల ప్రకారం... సరూర్‌నగర్ పోచమ్మబాగ్‌లోని అరుణ దేవి నిలయంలో న్యాయవాది పోలేని యాదగిరి రావును నివసిస్తున్నారు. చెరుకుతోట కాలనీకి చెందిన ఎస్.లలిత ఆమె భర్త ఎస్‌వీకే చౌదరి, సరూర్‌నగర్‌కు చెందిన బోయిన మహేందర్ తప్పుడు పత్రాలు చూపించి డబ్బులు ఇవ్వాలని న్యాయవాది యాదగిరి రావును బెదిరిస్తున్నారు.అంతేకాక కులంపేరుతో దూషిస్తున్నారు. దీంతో బాధితుడు సరూర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ గణేష్ తెలిపారు.

ఉద్యమకారుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలి

వనస్థలిపురం: తెలంగాణ ఉద్యమకారుల కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాంనర్సింహగౌడ్ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు విజ్ఞప్తి చేశారు. మంగళవారం చింతలకుంట సమీపంలోని శ్రీనిలయం ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంనర్సింహగౌడ్ మాట్లాడుతూ, ఉద్యమకారుల సంక్షేమం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రాధాన్యతా అంశంగా చేర్చాలని కోరారు. ఎల్‌బీనగర్, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, పాత మలక్‌పేట నియోజకవర్గాల మలిదశ ఉద్యమకారుల సంక్షేమం కోసం స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని కోరారు. ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, పింఛన్లు, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించాలని తెలంగాణ వెంకన్న విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సమితి రాష్ట్ర కన్వీనర్ బీరెల్లి వెంకటరెడ్డి, ఉద్యమ నాయకులు ఆడాల యాదయ్య, కొసనం వెంకట్‌రెడ్డి, రాజ సుధామ, మోహన్, వెంకటచారి, యుగంధర్‌శర్మ, యాదగిరి, వేద భవానీ, గిరీష్‌గౌడ్, సాయికుమార్, సూర్యవంశీకృష్ణగుప్తా పాల్గొన్నారు.

దుర్వాసన రాకుండా చర్యలు చేపట్టాలి


పెద్దచెరువు ప్రాంతాన్ని డీసీతో కలిసి పరిశీలిస్తున్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి

మన్సూరాబాద్: మన్సూరాబాద్ పెద్దచెరువు ప్రాంత పరిసరాల్లో దుర్వాసన రాకుండా చర్యలు చేపట్టాలని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అధికారులను కోరారు. హయత్‌నగర్ డిప్యూటీ కమిషనర్ రవీందర్ కుమార్‌తో కలిసి మంగళవారం కార్పొరేటర్ పెద్దచెరువు ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుందరీకరణలో భాగంగా వాకింగ్‌ట్రాక్, సైకిలింగ్ ట్రాక్, లైటింగ్, యోగా షెడ్డును ఏర్పాటు చేశామన్నారు. పై కాలనీల నుంచి వచ్చే డ్రైనేజీ మురుగు అమ్మదయకాలనీ వద్ద పెద్దచెరువులో కలువకుండా చర్యలు చేపట్టామన్నారు. అధికారులు తరచూ పెద్దచెరువు ప్రాంతాన్ని పరిశీలించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డీసీని కోరామన్నారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు నాంపల్లి రామేశ్వర్, సిబ్బంది చంద్రశేఖర్, శ్రీనివాస్, రవికుమార్, రాంకీ సిబ్బంది రమేష్ పాల్గొన్నారు.

సందడిగా సర్కిల్–6 కార్యాలయం


ఓటరు లిస్టు తయారీ పనిలో ఉన్న అధికారులు


డబుల్ బెడ్రూం ఇళ్లు రానివారు అధికారులను నిలదీస్తున్న దృశ్యం

- ఒకపక్క ఓటరు లిస్టు జాబితా తయారీ అధికారుల బిజీ బిజీ
- మరోపక్క డబుల్ బెడ్రూం ఇళ్లు రాని దరఖాస్తుదారుల నిరసన

చాదర్‌ఘాట్: మలక్‌పేట సర్కిల్–6 కార్యాలయం మంగళవారం బిజీ బిజీగా కనిపించింది. ఒకపక్క తుది ఓటరు జాబితా తయారీలో అధికారులు తలమునకలై ఉండగా, మరోపక్క డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు కాని దరఖాస్తుదారులతో కార్యాలయం సందడిగా మారింది. ఓటరు తుది జాబితాను బుధవారం ప్రకటించనుండటంతో అధికారులు ఆ పనిలో మంగళవారం తీరిక లేకుండా గడిపారు. మలక్‌పేట నియోజకవర్గంలో గతంలో కంటే ఇప్పుడు 7 వేల ఓటర్లు పెరిగినట్టు అధికారులు తెలిపారు. గతంలో నియోజకవర్గం ఓటర్లు 304856 కాగా, తుది జాబితా ప్రకారం 311824 ఓటర్లుగా నమోదయ్యారని తెలిపారు. దాదాపు ఏడు వేల ఓటర్లు కొత్తగా నమోదు చేసుకున్నారని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా, ఇతర మాధ్యమాల ద్వారా, వ్యక్తిగతంగా వచ్చిన ఓటర్లను పరిశీలించామని ఈఆర్ఓ తెలిపారు. బుధవారం తుది జాబితా సాయంత్రం విడుదల చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ఇలా ఉండగా, ఇటీవల ప్రకటించిన ఫేజ్–3 డబుల్ బెడ్రూం పంపిణీ జాబితాలో ఇళ్లు రాని వారు మంగళవారం సర్కిల్–6 కార్యాలయానికి వచ్చి ఎందుకు రాలేదని సంబంధిత అధికారులను నిలదీశారు. దాంతో అధికారులు తమ చేతిలో ఏమీలేదని, డ్రా తీశారని సమాధానం ఇవ్వడంతో వారు కొంత సేపు నిరసన వ్యక్తం చేశారు.